ప్రజావాణి అర్జీలు ఎప్పడికప్పడు పరిష్కరించాలి

● కలెక్టర్ నారాయణరెడ్డి

బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

నల్లగొండ, సెప్టెంబర్ 23: ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన ఫిర్యాదుల్లోని సమస్యలను ఎప్పడికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ నారాయణరెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదులను మొదటగా గ్రామ, మండల స్థాయిలోనే పరిష్కరించాలని అక్కడ పరిష్కారం కాకపోతే జిల్లా స్థాయిలో పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర, అధికారులు పాల్గొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

● ఎస్పీ శరత్‌చంద్రపవార్

బాధితులతో మాట్లాడుతున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నీలగిరి, సెప్టెంబర్ 23 : పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వరం న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో బాధితుల నుంచి ఆయన ఫిర్యాదులు స్వీకరించారు. మొత్తం 57 ఫిర్యాదులు రాగా ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. బాధితుల ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో పొందుపర్చి పర్యవేక్షించాలని, సమస్యలను క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు.

నల్లగొండను ఎయిడ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు కృషి

● డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్

మారథాన్‌ను ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్

నీలగిరి/ రామగిరి, సెప్టెంబర్ 23. నల్లగొండను ఎయిడ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఎయిడ్స్‌డే సందర్భంగా స్థానిక నాగార్జున కళాశాల విద్యార్థులతో కలిసి 5కే మారథాన్ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు. పోటీల్లో ప్రథమ బహుమతి పొందిన ధనుశ్‌ను రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి పసుపుల, ఎన్జీ కళాశాల ప్రిన్సిపాల్ సముద్రాల ఉపేందర్, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ ప్రాజెక్టు మేనేజర్ సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పరంగి రవి పాల్గొన్నారు.

వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో మిర్యాలగూడ చిన్నారికి స్థానం

వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన రాపర్తి మనుశ్రీరామ్‌గౌడ్

మిర్యాలగూడటౌన్, సెప్టెంబర్ 23: ఇటీవల ఆన్‌లైన్‌లో నిర్వహించిన పోటీలో కేవలం 15.8 సెకన్లలోనే దేశంలోని రాష్ట్రాలు వాటి రాజధానుల పేర్లు చెప్పిన మిర్యాలగూడకు చెందిన ఎనిమిదేండ్ల బాలుడు రాపర్తి మనుశ్రీరామ్‌గౌడ్ వరల్డ్ వైడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించాడు. తన తల్లిదండ్రులు డాక్టర్ నవీన్‌కుమార్ (మాక్స్‌కేర్ ఆస్పత్రి చైర్మన్), శ్వేత ప్రోత్సాహంతో తాను ఈ ఘనత సాధించినట్లు ఈ సందర్భంగా అతను పేర్కొన్నాడు. చిన్న వయసులోనే ప్రపంచస్థాయి ఘనత సాధించిన శ్రీరామ్‌గౌడ్‌ను సోమవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్‌ఆర్ అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

అటవీ జంతువుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు

● ఎఫ్ఆర్‌ఓ భాస్కర్

చందంపేట, సెప్టెంబర్ 23 : నల్లమల అటవీ ప్రాంతంలోని జంతువుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఎఫ్ఆర్‌ఓ భాస్కర్ అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు చిత్రియాల, పెద్దమూల అటవీ ప్రాంతంలో నిండిన కుంటలను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాచ్‌టవర్ల ద్వారా బీట్ ఆఫీసర్లు నల్లమల ప్రాంతంలో నిఘా ఏర్పాటు చేస్తున్నారని, నల్లమల అటవీ ప్రాంతంలోని కుంటల వద్ద ట్రాప్ కెమెరాలను కూడా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. జంతువులు నీళ్లు తాగేందుకు కుంటల వద్దకు వస్తుంటాయని, వాటికి ఇబ్బంది కలిగించేలా వ్యవహరించ వద్దని సిబ్బందికి సూచించారు.

AL-MADINA COLLEGE OF EDUCATION.(B.Ed.)
Recognised by the NCTE, New Delhi, Permitted by the Govt. of T.S and affiliated to MG University, Nalgonda.
Kesharajupally (vill), Mandal: Thipparthy, MLG Road, Nalgonda.
Cell No. 9849330320, 8074998913, Email:almadinanlg786@gmail.com

Application are invited for the 25% 'B' Category B.Ed. Management Seats from the eligible Candidates with or without Ed-CET 2024.

Mathematics	Physical Science/Biological science	Social Studies/English
06	08	11

The Applications should reach to the college office on or before 09-10-2024
Sd/- Correspondent

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

డాక్యుమెంట్స్ పోయినవి
దేవతల అబ్రహం సల్మన్‌రాజ్, S/o.దేవతల గురువయ్య అబ్రహం, R/o. నల్లగొండ, నాకు సంబంధించి నల్లగొండ పట్టణంలోని గొల్లగూడ యందు గల కంచర్ల టవర్స్ అపార్ట్‌మెంట్‌లో నా ఫ్లాట్‌కు సంబంధించిన ఒరిజినల్ సేల్ డీడ్ రిజిస్టర్ డాక్యుమెంట్స్ నెం.16283/2023 గలవి నేను నల్లగొండలోని శివాజినగర్ నుండి రామగిరికి బైక్‌పై ప్రయాణిస్తుండగా పోయినవి దొరికినవారు సంప్రదించగలరు. 9505908087.
NLG-

ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి
రెడ్డిబోయిన యల్లమ్మ, W/o. లింగయ్య, నాకు సంబంధించిన వ్యవసాయ భూమి ఒరిజినల్ లింకుడాక్యుమెంట్ నెం. 2014/2007 గలది ఇంటి నుండి బ్యాంకుకు బైక్‌పై వెళుతుండగా పోయినవి. దొరికినవారు సంప్రదించగలరు
సెల్: 9133508685

ఇల్లు అమ్మబడును
సూర్యాపేట 60Ft రోడ్డులో BN విగ్రహం దగ్గర, 1100 గజాల తూర్పు, ఉత్తర, దక్షిణం రోడ్డు గల ఇల్లు అమ్మబడును, వివరాలకు సంప్ర॥ సెల్:9490637036.
NLG-

పోయినవి
నేను అనగా హీరేకార్ శివకుమార్, S/o.హీరేకార్ రాజ్‌కుమార్, R/o. భువనగిరి టౌన్, నాకు సంబంధించిన Pass Port No.N9831359 గలది హైదరాబాద్ నుండి గట్టు బస్సులో 17-09-2024న బస్సులో వెళ్తుండగా పోయినవి. ఎవరైన సమాచారం తెలిస్తే కింద నెంబరుకు కాల్ చేయగలరు. 9030974900.
NLG-

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, (గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777636 | తొలుపునూరి : 9182777638

పోషకాహారంతో రక్తహీనతను అధిగమించొచ్చు

● డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కె.రవి

మర్రిగూడ : మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డా.కె.రవి

మర్రిగూడ, సెప్టెంబర్ 23 : బాలికలు పోషకాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను అధిగమించవచ్చని దేవరకొండ డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ కె.రవి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఆరోగ్యశాఖ, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అనీమియా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే స్థానిక వైద్యులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ బక్క శ్రీనివాస్, ఎంపీడీఓ జి.చినమున్నయ్య, వైద్యాధికారి దీపక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు యశోద, శ్రీలత, ప్రిన్సిపాల్ శివస్వరూపారాణి పాల్గొన్నారు.

రక్తహీనతతో ఆరోగ్య సమస్యలు

నీలగిరి : విద్యార్థినులకు చిన్నతనం నుంచే రక్తహీనత ఉంటే భవిష్యత్‌లో అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని నల్లగొండ సీడీపీఓ తూముల నిర్మల అన్నారు. సోమవారం మర్రిగూడ జడ్పీహెచ్‌ఎస్‌లో రాములబండ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ జమీర్, సూపర్‌వైజర్ పార్వతి, అంగన్‌వాడీ టీచర్లు శంకరమ్మ, ఉషశ్రీ, స్వర్ణలత పాల్గొన్నారు.

పోషణమాసం కార్యక్రమంలో భాగంగా లిటిల్‌ఫ్లవర్ స్కూల్ కిషోరబాలికలతో కలిసి సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సూపర్‌వైజర్ జయమ్మ, ఏఎన్ఎం నళిని, అంగన్‌వాడీ టీచర్లు ప్రమీల, ప్రేమలత, స్వరూప, షాకెర, వాణిశ్రీ, పుష్పలత పాల్గొన్నారు.

మిర్యాలగూడటౌన్/మిర్యాలగూడ రూరల్ : స్థానిక ఎన్నెస్పీక్యాంప్‌లోని తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల, మండలంలోని అశోక్‌నగర్‌లోని ప్రభుత్వ గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో కిశోరబాలికలకు పోషకాహార ప్రాముఖ్యతపై సోమవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లీలాకుమారి అవగాహన కల్పించారు. అనంతరం బాలికలకు రక్తపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారి నిపుణ్, అంగన్‌వాడీ టీచర్లు గీత, విజయలక్ష్మి, జ్యోతి, లతీఫాసుల్తానా, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నల్లగొండలో విద్యార్థినులకు రక్త పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

మాడ్గులపల్లి : మండలంలోని తోపుచర్ల జడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థినులకు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి పోషకాహారంపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినులకు రక్త పరీక్షలు నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు చంద్రకళ, లలిత, ఎంసీహెచ్‌పీ జ్యోతి, హెచ్ఏ సోమాచారి, సిబ్బంది పాల్గొన్నారు.

త్రిపురారం : మండలంలోని కంపసాగర్ మోడల్ స్కూల్, కళాశాల విద్యార్థులకు పీహెచ్‌సీ వైద్యుడు రమావత్ శంకర్ రక్త పరీక్షలు నిర్వహించారు. పలు విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు కమలమ్మ, బుట్ట గోపాల్‌రెడ్డి, ఏఎన్ఎంలు లలిత, నూర్జహాన్, అంగన్‌వాడీ టీచర్లు శైలజ, మల్లేశ్వరి పాల్గొన్నారు.

హాలియా : అనుముల మండలం చల్మారెడ్డిగూడెం జడ్పీహెచ్‌ఎస్‌లో కిశోర బాలికలకు పోషకాహారంపై ఐసీడీఎస్ ఏసీడీపీఓ సునంద అవగాహన కల్పించారు. విద్యార్థినులకు ఐరన్ మాత్రలు అందించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

28న జిల్లాస్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్

రామగిరి, సెప్టెంబర్ 23: జిల్లా విద్యాశాఖ, విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ టెక్నాలజీ మ్యూజియం బెంగుళూరు, ఎస్‌సీఈఆర్‌టీ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఈ నెల 28న జిల్లా స్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్, జాతీయ సైన్స్ సెమినార్ నిర్వహిస్తున్నట్లు డీఈఓ భిక్షపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థుల వివరాలను జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మీపతికి, లేదా సెల్ : 9848578845నంబర్‌కు తెలుపాలని సూచించారు. ఈ నెల 27న మండల స్థాయి పోటీలు నిర్వహించి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి పంపించాలని ఆయన సూచించారు.

ఆర్థిక సాయం

మాడ్గులపల్లి, సెప్టెంబర్ 23: మండలంలోని తోపుచర్ల గ్రామానికి చెందిన బొప్పని శ్రీనివాస్ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. యువజన కాంగ్రెస్ నాయకుడు గడ్డం పురుశోత్తంరెడ్డి సోమవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. మండలంలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన నీరుడు ఆశీర్వాదం అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. మాజీ సర్పంచ్ మారుతి వెంకట్‌రెడ్డి సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆరిర్థక సాయం అందించారు.

బీసీ రిజర్వేషన్లను తగ్గించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర

● బీఆర్ఎస్ నాయకుడు లింగంగౌడ్

మర్రిగూడ, సెప్టెంబర్ 23 : బీసీ రిజర్వేషన్లను తగ్గించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చెర్కు లింగంగౌడ్ ఆరోపించారు. మండలంలోని శివన్నగూడెంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లు పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు మాట మారుస్తుందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలన్నారు. బీసీ రిజర్వేషన్ సాధన కోసం బీసీలంతా ఏకమై పోరాడుతామన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

నేడు రేషన్ డీలర్ల సమావేశం

చందంపేట, సెప్టెంబర్ 23 : హైదరాబాద్‌లోని పటాన్‌చెరువులో మంగళవారం నిర్వహించే రేషన్ డీలర్ల సమావేశాన్ని విజయవంతం చేయాలని చందంపేట, నేరేడుగొమ్ము మండలాల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు గన్నెబోయిన మల్లేశ్‌యాదవ్, లోకసాని నరేందర్ సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి : సీపీఎం

మర్రిగూడ,సెప్టెంబర్ 23 : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తిరుగండ్లపల్లిలో నిర్వహించిన పార్టీ గ్రామశాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. శివన్నగూడెం, లక్ష్మణాపురం డీపీఆర్‌ను ప్రభుత్వం ఆమోదించి వెంటనే ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రభుత్వ మెడలు వంచేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున, మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సహాయ కార్యదర్శి నీల కంఠం రాములు, నాయకులు కొట్టం యాదయ్య, మైల సత్తయ్య, చెల్లం ముత్యాలు పాల్గొన్నారు.

ప్రజావాణి ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలి

● సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్

దరఖాస్తులను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 23: ప్రజావాణి ద్వారా ప్రజలు వారి సమస్యలను పరిష్కరించుకోవాలని సబ్ కలెక్టర్ నారాయణఅమిత్ సూచించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ప్రజావాణిలో 14 ఫిర్యాదులు వచ్చాయని, వాటి పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ హరిబాబు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

● సీఐటీయూ రాష్ట్ర నాయకుడు డబ్బికార్ మల్లేశ్

మిర్యాలగూడ : లేబర్‌కోడ్ ప్రతులు దహనం చేస్తున్న సీఐటీయూ నాయకులు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 23: కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన కొత్త చట్టాలను రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర నాయకుడు డబ్బికార్ మల్లేశ్ డిమాండ్ చేశారు. కార్మిక సంఘాల పిలుపుమేరకు సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద లేబర్‌కోడ్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కుల సాధన కోసం కార్మిక సంఘాలను ఏర్పాటు చేసుకున్నారని, కానీ కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టం తీసుకొచ్చి కార్మికుల ఐక్యతను దెబ్బతీసేందుకు కుట్ర చేస్తున్నదని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు మల్లు గౌతంరెడ్డి, మంద రాజు, గోవర్ధన్‌రెడ్డి, సోములు, క్రాంతి, సతీశ్, గౌస్, అజీమ్, వెంకన్న, ఎల్లమ్మ పాల్గొన్నారు.

తిప్పర్తి : కార్మిక చట్టాలకు బదులుగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ వద్ద వాటి ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేశ్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నన్నూరి వెంకటరమణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మన్నెభిక్షం పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

● మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి

ప్రతిజ్ఞ చేయిస్తున్న మున్సిపల్ కమిషనర్

హాలియా, సెప్టెంబర్ 23 : ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషర్ రామదుర్గారెడ్డి సూచించారు. సోమవారం ఒకటో వార్డులో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హాలియా నందు స్వచ్ఛదపై ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని హాలియా మున్సిపాలిటీని పారిశుధ్య నిర్వహాగణలో ఆదర్శ మున్సిపాలిటీగా ముందుకు భాగంలో నిలపాలని అందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్వీరాన్‌మెంట్ ఇంజనీర్ రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ


దీక్షలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నాయకులు

చందంపేట(దేవరకొండ), సెప్టెంబర్ 23 : ప్రభుత్వం విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దేవరకొండ బస్టాండ్ వద్ద సోమవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం నాయకుడు నల్ల వెంకటయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టాలని, నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు రమావత్ లక్ష్మణ్‌నాయక్, బుడిగ వెంకటేశ్, నాయకులు పొట్ట రాకేశ్, జిల్లెల ఇద్దిరాములు, నెర్లపల్లి జైచరణ్, గోలి శివ, ఉంగరాల శివయ్య, భాను పాల్గొన్నారు.

వాహన దారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి : ఎస్ఐ

రోడ్డు మలుపును మూసివేయిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ

మిర్యాలగూడ, సెప్టెంబర్ 23: వాహన దారులు ట్రాఫిక్ రూల్స్‌ను పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని ట్రాఫిక్ ఎస్ఐ మోహన్ బాబు అన్నారు. పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద వాహనదారులు రోడ్డును ఇష్టానుసారంగా దాటుతుండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దాంతో ట్రాఫిక్ ఎస్ఐ మోహన్‌బాబు పలువురి సహకారంతో కంకర, సిమెంట్‌తో ఆ దారిని సోమవారం మూసి వేయించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ జాఫర్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణికి అధికారులు డుమ్మా

సమస్యలు ఎవరికి చెప్పకోవాలని ప్రశ్నిస్తున్న ప్రజలు

నకిరేకల్ మండలపరిషత్ కార్యాలయంలో అధికారులు రాక ఖాళీగా ఉన్న కుర్చీలు

నకిరేకల్, సెప్టెంబర్ 23 : ప్రజల సమస్యలకు ఎక్కడికక్కడే పరిష్కారం చూపే దిశగా జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని రూపొందించారు. గ్రామాల ప్రజలు జిల్లా కేంద్రానికి రాకుండా మండల స్థాయిలోనే తమ సమస్యలను అధికారులకు తెలుపుకునేందుకు వీలుగా ప్రతి సోమవారం మండల పరిషత్ కార్యాయలంలో ప్రజావాణి నిర్వహిస్తున్నారు. అయితే ఈ ప్రజావాణి కార్యక్రమానికి అధికారులందరూ హాజరు కాక పోవడంతో తాము సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆర్‌అండ్‌బీ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఉపాధి హామీ పథకం, విద్యాశాఖ, పశుసంవర్ధక, ఎక్సైజ్, అటవీశాఖ అధికారులు డుమ్మా కొట్టారు. ప్రజావాణిని పర్యవేక్షించాల్సిన ఎంపీడీఓ కూడా హాజరు కాలేదు. దాంతో అధికారులే లేరు తాము సమస్య ఎవరి చెప్పుకోవాలని అర్జీదారులు వాపోతున్నారు. ఈ విషయమై ప్రత్యేకాధికారి కిరణ్‌కుమార్‌ను వివరణ కోరగా వ్యవసాయ అధికారి అనుమతి తీసుకొని ఫీల్డ్‌కు వెళ్లారని, మిగతా వారు హాజరు కాలేదని తెలిపారు. ప్రజావాణికి హాజరుకాని అధికారుల వివరాలను జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామని తెలిపారు.

గర్భిణులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి

● ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

వైద్య సిబ్బందికి సూచనలిస్తున్న ఎమ్మెల్యే బీఎల్‌ఆర్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 23: ఏరియా ఆస్పత్రికి వచ్చే గర్భిణులకు ఇబ్బందులు కలుగకుండా వైద్యులు, సిబ్బంది చూడాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సూచించారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని ఆయన తనిఖీ చేశారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైద్యం సరిగా అందుతుందా అని ఆరాతీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి ఉదయాన్నే ఆస్పత్రికి వస్తుంటారని, సిబ్బంది సమయ పాలన పాటించి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

స్వచ్ఛతా హీ సేవలో ఉమెన్స్ కళాశాల విద్యార్థినులు

ఆలయ ఆవరణను శుభ్రం చేస్తున్న విద్యార్థినులు

రామగిరి, సెప్టెంబర్ 23: నల్లగొండ ఉమెన్స్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని రామగిరిలోని సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆవరణలో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినులు, అధ్యాపకులు చెత్తను, పిచ్చి మొక్కలు, గడ్డి తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని, ఆదిశగా ప్రతి విద్యార్థి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ జి.అమరావతి, పీఓలు వై. చైతన్యసుధ, జి.సరిత, కె.వనజ, విద్యార్థినులు పాల్గొన్నారు.

ముగిసిన ఇంటర్ స్కూల్ క్రికెట్ టోర్నమెంట్

CLIO SPORTS ARENA
CHAMPIONS